పాలిసెట్‌లో లిటిల్‌ఫ్లవర్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - ముదినేపల్లి



ఇటీవల జరిగిన ఎపి పాలిసెట్-2023 పరీక్షా ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థి జి.రవికిరణ్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు లిటిల్‌ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపల్ బలుసు రఘురామయ్య శనివారం తెలిపారు. పాలిసెట్‌లో తమ విద్యార్థి రవికిరణ్ రాష్ట్రస్థాయిలో 378వ ర్యాంకు సాధించారన్నారు. 120 మార్కులకుగాను 109 మార్కులు సాధించిన రవికిరణ్‌ను రఘురామయ్యతోపాటు వైస్ ప్రిన్సిపల్ బలుసు సాయిసుయిత్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

సగం రోజులే 'ఉపాధి'..!

ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

- ❑ యంత్రాల వాడకంతో తగ్గిపోయిన వ్యవసాయ పనులు
- ❑ కోత నుంచి నూర్పిడి వరకూ అన్నింటా యంత్రాలే
- ❑ పనుల్లేక వ్యవసాయ కూలీల పరిస్థితి దుర్భరం
- ❑ ఉపాధి హామీలోనూ ఏడాదికి సగం రోజులే పని
- ❑ రెండు జిల్లాల్లో కుటుంబానికి 50 రోజులు మించని పని దినాలు
- ❑ ఉపాధిహామీ చట్టం నిర్వీర్యంతో రోడ్డున పడనున్న పేదలు

వ్యవసాయంలో యంత్రాల వాడకం పెరిగిపోయింది. కూలీలకు వ్యవసాయ పనులు లేకుండాపోయాయి. ఇల్లు గడవడం కష్టతరంగా మారుతోంది. అండగా ఉండాల్సిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. కుటుంబానికి ఏడాదికి వంద రోజులు పనిదినాల కల్పన రెండు జిల్లాల్లో ఎక్కడా అమలుకాని పరిస్థితి నెలకొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో లెక్కలు చూస్తే ఇది స్పష్టమవుతోంది. ఒకపక్క ఏడాదికి 200 పనిదినాలు కల్పించాలని కూలీలు కోరుతుండగా, మరోపక్క ఉన్న పనిదినాలు సైతం కుదించేస్తున్న పరిస్థితి దారుణమని చెప్పొచ్చు. ఉపాధి లేక కూలీలు బతుకులు రోడ్డున

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉపాధి హామీలో జారీ చేసిన జాబ్‌కార్డుల సంఖ్య ప్రకారం లెక్కించినా ఏలూరులో 5.39 లక్షల మంది కూలీలు, పశ్చిమలో 1.55 లక్షల మంది మొత్తం సుమారు ఏడు లక్షల మంది కూలీలు ఉన్నారు. 3.39 లక్షల కుటుంబాలకుపైనే వ్యవసాయ పనులపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. ఈ కుటుంబాలన్నీ రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. వ్యవసాయ సాగులో యంత్రాల వాడకం పెరిగిపోయింది. కోత నుంచి నూర్పిడి వరకూ అన్నింటా యంత్రాలనే ఉపయోగిస్తున్నారు. నాట్లు సమయంలో వేరే రాష్ట్రాల నుంచి వలస కూలీలతో పట్టుమని పది రోజులు కూడా పనులు ఉండటం లేదు. దీంతో వ్యవసాయ కూలీలకు పనుల్లేకుండా పోయాయి. దీంతో కుటుంబం గడవడం భారంగా మారింది. వ్యవసాయ కూలీలలకు పనులు కల్పిస్తూ వలసలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ఉపాధి హామీ చట్టం తెచ్చారు. ప్రతి కుటుంబానికీ ఏడాదికి వంద రోజులు పని కల్పించాలని చట్టం చెబుతోంది. వ్యవసాయ సాగులో యంత్రాల వాడకం పెరిగిపోవడంతో ప్రస్తుత పరిస్థితుల్లో వంద రోజులు పని దినాలు చాలవని, ఏడాదికి 200 రోజులు ఉపాధి హామీలో పని కల్పించాలని కూలీలు కోరుతున్నారు. అయితే కేంద్రంలోని మోడీ సర్కార్ కూలీల బాధను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు పూనుకుంటుంది. ఇప్పటికే వేసవి అలవెన్సులు కుదించడం, రెండు పూటలా పని విధానం తేవడం, బడ్జెట్‌లో నిధులు తగ్గించడం వంటి చర్యలకు దిగింది. చట్టంలో పేర్కొన్నట్లుగా ఏడాదికి వంద రోజుల పనిదినాలు సైతం కల్పించకపోవడంతో కూలీల పరిస్థితి దుర్భరంగా మారుతోంది.

పశ్చిమలో ఏడాదికి 37 రోజులు, ఏలూరు జిల్లాలో 52 రోజులే పని

రెండు జిల్లాల్లో సరాసరిన పరిశీలిస్తే గడిచిన ఏడాది 2022-23లో సగం రోజులు కూడా పని కల్పించని పరిస్థితి నెలకొంది. ఏలూరు జిల్లాలో 2.78 లక్షల కుటుంబాలు ఉన్నాయి. కుటుంబానికి సరాసరిన పని కల్పించింది 52 రోజులు మాత్రమే. అదే పశ్చిమలో అయితే 37 రోజులే. రెండు జిల్లాల్లో సరాసరిన పరిశీలిస్తే కుటుంబానికి సగం రోజులు కూడా పని కల్పించని పరిస్థితి నెలకొంది. సగం రోజులకు సరాసరిన వచ్చిన కూలి రూ.250 లెక్కించినా ఏడాదికి కుటుంబానికి రూ.12,500 ఆదాయం మాత్రమే వస్తోంది. ఒక కుటుంబం ఈ సొమ్ముతో ఏడాది పొడవునా ఏవిధంగా బతకాలో ప్రభుత్వం చెబితే బాగుంటుంది. వ్యవసాయ పనులు లేకపోవడం, ఉపాధి హామీలో పనిదినాలు కుదించేయడంపై కూలీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు కూడా వేసవిలోనే అత్యధికంగా ఉంటున్నాయి. వర్షాకాలంలో పనులు చూపడం లేదు. ఇంట్లో 70 ఏళ్ల వృద్ధులు సైతం ఉపాధి పనికి వెళ్తే తప్ప బతకలేని పరిస్థితి నెలకొంది. ఏడాదికి 200 రోజులకు పనిదినాలు పెంచి ఉపాధి హామీ చట్టాన్ని మరింత పటిష్టం చేయకపోతే ముందుముందు వ్యవసాయ కూలీల బతుకులు మరింత దుర్భరంగా మారే ప్రమాదం ఏర్పడనుంది.

ఉపాధి పనులు పెంచాలి.. ★ ★ ★

భాస్కర్‌రావు, ఎం.నాగులపల్లి

వ్యవసాయంలో యంత్రాలు పెరిగిపోవడంతో పనులు ఉండటంలేదు. గతంలో ఆడ, మగ అంతా పనికి వెళ్లేవారు. ఆడవాళ్లకు పని ఉండటం లేదు. దీంతో కూలీల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. ఉపాధి హామీలో పని దినాలు పెంచి కల్పితంగా పని కల్పించే విధంగా చేయాలి. రెండుపూటలా పని విధానం రద్దు చేయాలి.

కనీస వసతులు కల్పించకపోతే ఎలా.. ★ ★ ★

వీరవల్లి మంగ, ఉపాధి కూలీ

ఉపాధి పనుల వద్ద కనీస వసతులు కల్పించడం లేదు. ఎవరికైనా దెబ్బతగిలినా అంతే అన్నట్లు ఉంది. మజ్జిగ వంటివి కూడా ఇవ్వడం లేదు. ఉపాధి పనుల కల్పన పెంచి నికరంగా అమలు చేయాలి. కూలీలకు కనీస సదుపాయాలు కల్పించాలి.

ఎండతీవ్రతకు స్పృహతప్పిన ఉపాధి కూలీ

ప్రజాశక్తి - చాట్రాయి

సొమ్మసిల్లిన ఉపాధి కూలీ

మండలంలోని చిన్నంపేటలో శనివారం ఉపాధి హామీ పనికి వెళ్లిన కూలి వడదెబ్బకు స్పృహతప్పి పడిపోయాడు. మంగయ్య చెరువు వద్ద పనికి వెళ్లిన మోహీద్ సాహెబ్ ఎండకు తట్టుకోలేక పనిచేస్తూ కుప్పకూలిపోయాడు. సహచర కూలీలు వెంటనే స్పందించి సపర్యలు చేశారు. దీంతో కొద్దిసేపటికి సాహెబ్ కోలుకున్నా తీవ్ర నీరసంతో ఉన్నాడు. విషయం తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము ఆనందం ఉపాధి కూలీల వద్దకు వెళ్లి పరామర్శించి మాట్లాడారు.

ఉపాధి కూలీలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

డ్వామా పీడీ రాము - 'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉపాధి కూలీలు పని చేసేచోట స్థిరమైన షెడ్లు ఏర్పాటు చేయడానికి వీలుకాని ప్రదేశాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని, కొబ్బరి ఆకులతో, తాటాకులతో, బరకాలతో నీడ ఏర్పాటు చేస్తున్నట్లు డ్వామా పీడీ ఎ.రాము తెలిపారు. ఈ నెల 19న 'ప్రజాశక్తి'లో ప్రచురితమైన 'నీడ లేదు.. నీళ్లు లేవు' కథనంపై అధికారులు స్పందించారు. ఉపాధి కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కనీస వసతులు, తాగునీటి సదుపాయం, మజ్జిగ సరఫరా, నీడ ఏర్పాట్లు చేస్తున్నామని రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు వంటి వాటిని స్థానిక ఎఎన్ఎంల నుంచి సేకరించి సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తాగునీరు, మజ్జిగ కూలీలే తెచ్చుకుంటున్నారని తెలిపారు. పనివారు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరులో వచ్చినప్పుడు, వెళ్లినప్పుడు రెండుసార్లు ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరని తెలిపారు. అప్పుడు మాత్రమే వారికి పూర్తి వేతనం లభిస్తుందని పేర్కొన్నారు. నిర్దేశించిన కొలతల ప్రకారం వారు పని చేస్తే రెండుపూటలా హాజరు కానవసరం లేదని తెలిపారు.

ఉపాధి హామీ బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

- సైట్ సూపర్‌వైజర్లకు, కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి
- యంత్రాలను నిషేధించి, కూలీలకు పనులు కల్పించాలి
- డ్వామా పీడీకి ఎపి వ్యకాస నేతల వినతి

ప్రజాశక్తి - ఏలూరు

పీడీకి వినతి అందిస్తున్న నేతలు

ఉపాధి హామీ కూలీలకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పివి.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనుల్లో అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేసి కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు శనివారం డ్వామా పీడీ ఎ.రాముకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో సైట్ సూపర్‌వైజర్లను నియమించాలని, ఒక్కో ఉపాధి కూలికి రూ.ఐదు చొప్పున వేతనాలు చెల్లించాలని కోరారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. పని చేస్తున్న సందర్భంలో ప్రమాదాలు జరిగి ఇప్పటికే కొంతమంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. చింతలపూడి, కలిదిండి, ముదినేపల్లి మండలాల్లో ఈ తరహా ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ పథకంలో తీసుకొచ్చిన కొత్త మార్పుల వల్ల కూలీలు, మేట్లు నానావస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నుండి ఐదు వారాలకు సంబంధించి వేతనాలు పడక కూలీలు అప్పుల పాలయ్యారని తెలిపారు. కూలీలకు ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇవ్వాల్సిన వేతనం కనీసం రూ.272 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ సైట్ సూపర్‌వైజర్లకు నిబంధనలు తెలపాలని, వారికి అవసరమైన స్మార్ట్‌ఫోన్, కనీస పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మేట్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇప్పటికే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని నీరుగార్చే కుట్రలో భాగంగానే నేషనల్ మొబైల్ మోనిటరింగ్ సిస్టమ్ పేరుతో కొత్త నిబంధనలు తీసుకొచ్చిందన్నారు. గతంలో 20 మందికి ఒక మేట్ (మేస్త్రీ) ఉండేవారని, ఆ మేట్‌కు ఒక్కో ఉపాధి కూలీచే పని చేయించినందుకు రూ.ఐదు చొప్పున వేతనం ఇచ్చేవారని తెలిపారు. మన రాష్ట్రంలో పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని పనులు పూర్తయిన కుటుంబాలకు అదనంగా పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇంత బరితెగింపా

- లంకల్లో ప్రభుత్వమే మట్టి తవ్వించడంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- నిబంధనలు, కోర్టు ఆదేశాల ధిక్కరణపై తీవ్ర ఆగ్రహం
- చించినాడ పెరుగులంక భూముల్లో తవ్వకాలు ఆపాలని ఆందోళన
- ప్రజా పోరాటంతో లంకల నుండి వైదొలిగిన పోలీసులు, యంత్రాలు

ప్రజాశక్తి - యలమంచిలి

గోదావరి లంక భూముల్లో పర్యావరణ చట్టాలు, నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వమే మట్టితవ్వకాలు చేపట్టడమేమిటని, దీనిపై హైకోర్టు స్టే ఉత్తర్వులను సైతం అధికారులు ఉల్లంఘించడం దారుణమని, ప్రభుత్వం, అధికారులు బరితెగించి వ్యవహరిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

లంక భూముల్లో పేదలనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

రాష్ట్రవ్యాప్తంగా దళితుల భూములను ఆక్రమిస్తూ పేదల పొట్టకొడుతున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. గత కొన్ని నెలలుగా మండలంలోని ఏనుగువానిలంక పరిధిలోని చించినాడ గ్రామంలో డి.ఫారం పట్టా భూములు, పెరుగులంకల కోసం పోరాటం సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బి.బలరాం, ఇతర నేతలతో కలిసి ఆ భూములను పరిశీలించారు. అనంతరం పేదల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. తమ వెంట వచ్చిన వందలాది మంది ప్రజలతో కలిసి పేదల భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలుపుదల చేయాలని, వారికి కాపు కాస్తున్న పోలీసు యంత్రాంగం లంకల నుండి బయటికెళ్లాలని నినదిస్తూ నేతలు లంక భూముల్లోకి వెళ్లారు. అనంతరం అక్కడ మట్టి తవ్వకాలకు కాపలా కాస్తున్న పోలీసులతో మాట్లాడారు. లంక భూమిలో మట్టి తవ్వకూడదని, దీనిపై హైకోర్టు స్టే కూడా ఇచ్చిందని శ్రీనివాసరావు గుర్తు చేశారు. చట్టాలను కాపాడాల్సిన పోలీసులే ఇలా అక్రమ మట్టి తవ్వకాలకు పహరా కాయడం ఏమిటని నిలదీశారు. దీనిపై కోర్టుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో పోలీసులు లంకల నుంచి వైదొలిగారు. అలాగే మట్టి తవ్వకాల్లో ఉన్న జెసిబిలు, టిప్పర్లు వెనువెంటనే లంకల నుంచి బయటకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహజ వనరులను దోచుకోవాలనే దుర్బుద్ధితో ముందుకు సాగుతుందన్నారు. హైకోర్టు స్టే ఆర్డర్‌ను సైతం ధిక్కరించి మట్టి తవ్వకాలు చేయడం బరితెగింపేనన్నారు. ఎవరైతే పట్టాదారులున్నారో పెరుగులంకలు కూడా వారికే చెందుతాయని గతంలో ల్యాండ్ కమిషనర్ తీర్పు ఇచ్చారని, అది ఈ ప్రభుత్వానికి, అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో లంక భూములను పేదలకు దక్కకుండా చేయాలని కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తున్నారని, అటువంటి వారికి రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్పడానికి, అవసరమైతే ఆయా ప్రాంతాల్లో వారు చేస్తున్న దారుణాలన్నీ ప్రజలకు వివరించి వారిని ఓడించడం కోసం సిపిఎం తరపున పని చేస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ చించినాడలో పోరాటాలు కొత్త కాదని, గతంలో అనేక పోరాటాల్లో ఎంతోమంది ప్రాణత్యాగాలు చేయడం ద్వారా ఈ గ్రామానికి రాష్ట్రంలోనే ఒక ప్రాముఖ్యత ఉందని అన్నారు.

అక్రమాలకు మీ పహరా ఏమిటని పోలీసులను ప్రశ్నిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఏ సమస్య పరిష్కారానికైనా పోరాటాలే శరణ్యమన్నారు. చించినాడలో ఈ పోరాటం లంక భూములను సాధించే వరకూ కొనసాగించాలని, దీనికి రాష్ట్ర, జిల్లా నాయకత్వం అండదండలు ఉంటాయని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ పెరుగులంక భూములు ఒక్క చించినాడ గ్రామంలోనే లేవని, సిద్ధాంతం నుంచి నరసాపురం రాజుల్లంక వరకూ అనేక వేల ఎకరాల్లో ఉన్నాయని, అవన్నీ పెద్దల చేతుల్లో ఉన్నాయని తెలిపారు. వాటి జోలికి పోకుండా కేవలం చించినాడలో 30 ఏళ్లుగా ఎస్‌సి, బిసి ఇతర పేదలు కలిసి సామూహికంగా సాగు చేసుకుంటున్న భూములపైనే ప్రభుత్వం కన్నేయడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం పెద్దలపక్షమో, పేదలపక్షమో తేల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి, జక్కంశెట్టి సత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల విజయకుమార్, కె.క్రాంతిబాబు, సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, సిపిఎం సీనియర్ నాయకులు కేతా సూర్యారావు, లంకల సొసైటీ అధ్యక్షుడు గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, ఐద్వా నాయకులు సరిపల్లి జయప్రభ, జిల్లెల్ల ప్రశాంతి, పొత్తూరు జ్యోతి, ముసుకూడి జయశ్రీ, చెట్టిమీ నాగమణి, కానేటి ప్రియాంక పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి

ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

నినదిస్తున్న ఉపాధి కూలీలు

ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. ఉపాధిహామీ చట్టాన్ని రక్షించుకునేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. శనివారం ఎం.నాగులపల్లిలోని వెంకటపతిగుంట చెరువులో ఉపాధి హామీ పనులను రైతుసంఘం నాయకులు పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని నినదిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు ఆర్థికంగా ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో నిధులు కోత పెట్టడమే కాకుండా అనేక నిబంధనలు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. వేసవి, రవాణా, తాగునీటి అలవెన్స్‌లను రద్దు చేసిందన్నారు. ఉపాధి పనుల వద్ద టెంట్లు లేవని, ప్రమాదం జరిగితే అందుబాటులో మెడికల్ కిట్లు లేక ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు పూటలా పని విధానం, నేషనల్ మొబైల్ మానిటరింగ్ ఫొటో సిస్టమ్ వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించి కనీస వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, నేతలు వెంట్రపాటి పోతురాజు, అయినపర్తి మునెమ్మ, పదిలం కృష్ణారావు, బూరా భవాని, కట్టా నాగమణి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

పంచేందుకు పేదల భూములే దొరికాయా..!

ప్రజాశక్తి - పాలకోడేరు

భూనిర్వాసిత రైతులతో కలిసి నినదిస్తున్న సిపిఎం రాష్ట్ర నేతలు వి.శ్రీనివాసరావు, మంతెన సీతారాం, జిల్లా నేతలు

భూమిలేని నిరుపేదలకు భూమి పంచడం పోయి, పేదల దగ్గర భూమి లాక్కుని పంచడం ఏమిటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పాలకోడేరు కోటిగట్టు జగనన్న ఇళ్ల స్థలాలకు భూములిచ్చిన రైతులను శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు రామలక్ష్మి, సత్యనారాయణ, సాయిబాబాను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన భర్తను నమ్మించి సంతకాలు తీసుకుని అధికారులు భూమిని తీసుకున్నారని, అయితే పరిహారం రాదని చెప్పడంతో మనోవేదనతో భర్త మృతి చెందాడని రామలక్ష్మి కన్నీరు మున్నీరైంది. ఎకరానికి రూ.66 లక్షలు చొప్పున పరిహారాన్ని అందిస్తామని భూమి తీసుకుని ఆరు నెలల తర్వాత అసైన్డ్ భూమి అని అధికారులు నోటీసులిచ్చారని, నాలుగేళ్లవుతున్నా చిల్లిగవ్వ పరిహారం ఇవ్వలేదని బాధిత రైతు సాయిబాబా వాపోయారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 2019లో జగనన్న ఇళ్ల కోసం మండల కేంద్రంలో నిరుపేదల నుంచి భూమి సేకరించారన్నారు. నేటికీ ముగ్గురు పేద రైతులకు నష్ట పరిహారం అందకపోవడం దారుణమన్నారు. ఆరోజు నుంచి నేటి వరకు డబ్బులు ఇస్తామని చెప్పి ఇప్పుడు రాదని అధికారులు దాట వేయడం అన్యాయమన్నారు. వీరికి సెంటు భూమి కూడా లేదని, ఎలాంటి ఆధారమూ లేదని తెలిపారు. జగనన్న కాలనీలకు భూసేకరణకు నిలువ నీడకూడా లేని పేదల భూములే కన్పించాయా అని ప్రశ్నించారు. భూస్వాముల వద్ద ఉన్న భూములు మీకు కన్పించలేదా అని మండిపడ్డారు. భూమి లేని నిరుపేదలు అసైన్డ్ భూములను కొనుక్కోవడం నేరం కాదన్నారు. పాతికేళ్లుగా అనుభవిస్తున్న భూములు పేదలకే చెందుతాయన్నారు. 2013 భూసేకరణచట్టం ప్రకారం పట్టాలు లేకపోయినా రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని గుర్తుచేశారు. చట్టాల్ని అమలుచేయాల్సిన అధికారులే తుంగలో తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నష్ట పరిహారం ఇవ్వకుండా భూమిలోకి అడుగుపెట్టనీయబోమని హెచ్చరించారు. శాంతియుతంగా పోరాడుతున్న రైతులకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. తక్షణం రైతులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ భూస్వాముల కనుసన్నల్లో అధికారులు పని చేయడం దారుణమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ జిల్లాలో అధికారుల తీరు విస్మయానికి గురి చేస్తుందన్నారు. పేద రైతులు 11 రోజులుగా పోరాటం చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. రైతు కుటుంబాలకు న్యాయం జరగకపోతే జిల్లావ్యాప్త ఉద్యమం చేపడతామన్నారు. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పేద రైతుల పోరాటానికి మద్దతు తెలుపుతున్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల విజయకుమార్, కె.క్రాంతిబాబు, సిపిఎం మండల కార్యదర్శి శేషపు అశ్రియ్య, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి వైఎస్ఎన్.మూర్తి, నాయకులు సాంబమూర్తి పాల్గొన్నారు.

24 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వేసవి నేపథ్యంలో ఈ నెల 24వ తేదీ నుండి జూన్ తొమ్మిదో తేదీ వరకూ జరగబోయే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ఐఒ కె.చంద్రశేఖర్‌బాబు ఆదేశించారు. స్థానిక సిఆర్ఆర్ కళాశాలలోని ఆడియో విజువల్ హాలులో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్లకు శనివారం శిక్షణ నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన చంద్రశేఖరబాబు మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన సూచనలను, సలహాలను పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కేంద్రాల్లో తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతించబోరని, విద్యార్థులను ఉదయం 8:30 గంటల నుంచి, మధ్యాహ్నం రెండు గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలన్నింటినీ సెల్‌ఫోన్ రహిత జోన్‌గా ప్రకటించినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు ఎస్.సత్యనారాయణ, కెవి.రామారావు, ఎం.పేర్రాజు, జె.ఉదయశ్రీ, హైపవర్ కమిటీ సభ్యులు జి.సుబ్రమణ్యేశ్వరరావు, ఎ.నాగేశ్వరరావు, సిఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఎ.వీరభద్రరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

పోలీస్‌స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితుల పట్ల పోలీసులు మర్యాదగా నడుచుకోవాలని ఎస్‌పి మేరీప్రశాంతి చెప్పారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పోలీస్ సబ్ డివిజన్ల వారీగా కేసుల నమోదు, దర్యాప్తు, చార్జిషీటు దాఖలు, నిందితుల అరెస్టులు, మహిళలపై అఘాయిత్యాలు, నేరాలు తదితర అంశాలపై ఎస్‌పి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ కేసులో ఉన్న నిందితులుగా ఉన్నవారికి శిక్షలు పడేలా చర్యలు ఉండాలని, బాధితులకు సత్వర న్యాయం చేసేదిశగా పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగులు, జూదాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పార్కుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

నగరంలోని పార్కుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ తెలిపారు. స్థానిక జన్మభూమి పార్కును ఆయన అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే విధంగా పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. జన్మభూమి పార్కులో ప్లాంటేషన్‌తో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. పిల్లలు ఆడుకునే విధంగా ఆట పరికరాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అనంతరం పలు సచివాలయాలను సందర్శించి ప్రభుత్వ పథకాలను త్వరితగతిన ప్రజలకు అందించే విధంగా కృషి చేయాలని ఉద్యోగులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా సచివాలయ ఉద్యోగస్తులతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఉంగుటూరులో ఈదురుగాలులు, వర్షం

నేలకూలిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి - ఉంగుటూరు



నేలకొరిగిన విద్యుత్ స్తంభం

ఉంగుటూరు మండలంలో శుక్రవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షానికి పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌స్తంభాలు నేలకూలాయి. ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచింది. విద్యుత్ శాఖ ఎఇ శ్రీరామ్ ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది ఆయా గ్రామాల్లో పడిపోయిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేసేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రమించారు. కొన్ని చోట్ల పరికరాలు దెబ్బతిన్నాయి.

చింతలపూడి : మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిచిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బరకాలు కప్పినా ఈదురుగాలుల రీత్యా అవి చెదిరిపోయి వర్షానికి ధాన్యం తడిచిపోయిందని తెలిపారు. గోనె సంచులు అందక ఆరుబయట కళ్లాల్లో ధాన్యం ఉంచాల్సి వచ్చిందని, వాతావరణంలో మార్పులు తమకు శాపంలా మారాయని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు అవసరమైన గోనెసంచులు అందించి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఎంఎల్‌ఎ డిఎన్‌ఆర్ దంపతుల వివాహ వార్షికోత్సవం

కైకలూరు : ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు, వీరకుమారి దంపతుల 45వ వివాహ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, బంధువులు ఎంఎల్‌ఎ దంపతులకు పూలమాలలు, దుశ్శాలువలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

వేసవి విజ్ఞాన శిబిరాలను వినియోగించుకోండి

ప్రజాశక్తి - మండవల్లి

వేసవి విజ్ఞాన శిబిరాలు విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు, విశ్రాంత చిత్రలేఖన ఉపాధ్యాయుడు ఎల్ఎస్.భాస్కరరావు అన్నారు. గ్రంథాలయ శాఖ నిర్వహిస్తున్న విజ్ఞాన శిబిరంలో 13వ రోజు శనివారం ఆయన విద్యార్థులకు బొమ్మలు గీయడం, పెయింటింగ్ రంగుల కలయికలపై తర్ఫీదు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి షేక్ పర్వీన, విద్యార్థులు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : పట్టణంలోని ఎస్‌సిఆర్ బాయ్స్ హైస్కూల్ ఆవరణలో ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు శనివారం వ్యాయామంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యోగా గురువు విశ్వేశ్వరరావు మాట్లాడారు.

చాట్రాయి : చనుబండ శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు తెలుగు వ్యాకరణం (తెలుగు గ్రామర్) సంధులు, సమాసాలు, పర్యాయ పదాల గురించి ఉపాధ్యాయురాలు బి.రత్నకుమారి వివరించారు. అనంతరం విద్యార్థులు కథల పుస్తకాలు చదివారు. క్యారమ్స్, చెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి కె.శ్రీకాంత్ నిర్వహించారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

మజ్జిగ అందిస్తున్న గంగాధరరావు

భీమడోలు : ప్రసిద్ధ క్షేత్రం ద్వారకాతిరుమలకు వెళ్లే యాత్రికులతోపాటు భీమడోలు జంక్షన్ మీదుగా దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు, ఇతరుల సౌకర్యార్థం స్థానిక జంక్షన్‌లో తాగునీరు, మజ్జిగ చలివేంద్రం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. శనివారం దానిలో భాగంగా భీమడోలు బస్టాండ్ మీదుగా వెళ్లే బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల వద్దకు నేరుగా వెళ్లి మజ్జిగ పంపిణీ చేపట్టారు. దీనివల్ల దాహార్తితో ఇబ్బంది పడుతూ చలివేంద్రానికి వచ్చే పరిస్థితిలో లేని ప్రయాణికులకు ఊరట లభిస్తుందని మానవత సంస్థ జిల్లా అధ్యక్షులు రామిశెట్టి గంగాధరరావు తెలిపారు. ద్వారకాతిరుమల వెళ్లే యాత్రికుల సంఖ్య శనివారం ఎక్కువగా ఉండటం గమనించి ప్రతి శనివారం దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మానవత భీమడోలు శాఖ కన్వీనర్ దూడి రాజేష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

పాడి రైతులకు రుణ సదుపాయం

జీలుగుమిల్లి : పాడి రైతుల సౌకర్యార్థం పాడి గేదెలను, ఆవులను పోషించుకుంటూ పాడిపైన ఆధారపడి జీవిస్తున్న చిన్న సన్నకారు రైతులను ఆదుకునేందుకు హెచ్‌డిఎఫ్‌సి వారు ఒక బృహత్తరమైన రుణ పథకాన్ని ముందుకు తీసుకొచ్చినట్లు, పాడి గేదెలను పోషించుకునేందుకు వ్యక్తిగత రుణాలు పంపిణీ చేయనున్నట్లు వెటర్నరీ సహాయ సంచాలకులు డాక్టర్ ఎ.సాయి బుచ్చారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ వడ్డీపై ఎటువంటి పూచీకత్తులు లేకుండా వ్యక్తిగత రుణం మంజూరు చేయడానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు ముందుకు వచ్చినట్లు తెలిపారు. రైతు వద్ద మూడు పాడి గేదెలు ఉంటే ఒక్కో గేదెకు గరిష్టంగా రూ.30 వేల చొప్పున రూ.90 వేలు, కొత్తగా కొనదలుచుకుంటే పాడి గేదెకు గరిష్టంగా రూ.60 వేల చొప్పున రూ.1.80 లక్షల వ్యక్తిగత రుణం ఇస్తారని తెలిపారు.

నేరాలు - ఘోరాలు

చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

అంత్యక్రియలకు వెళ్లిన వ్యక్తి స్నానానికి చెరువులో దిగి మృతి చెందిన ఘటన శనివారం జీలుగుమిల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన షేక్ ఫకీర్ (49) జీలుగుమిల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అనారోగ్యంతో చనిపోవడంతో ఆయన అంత్య క్రియల్లో పాల్గొనడానికి వెళ్లి పక్కనే ఉన్న ఒక చెరువులో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు లోతులోకి వెళ్లి మునిగిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఇది గమనించిన స్థానికులు అతడిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఫకీర్ మృతితో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

అత్యుత్తమ విద్యలో అగ్రగామి శశి హైస్కూల్

కరస్పాండెంట్ జివి.సత్యనారాయణరాజు



కళాశాల ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ డిఎన్‌ఆర్



సత్యనారాయణరాజు

అంతర్జాతీయస్థాయిలో సర్టిఫికెట్లు సాధించిన విద్యార్థులు

ప్రజాశక్తి - కలిదిండి

విద్యలో అగ్రగామిగా శశి (ఇంగ్లీష్ మీడియం) హైస్కూల్ మండల స్థాయిలో పేరొందిందని కరస్పాండెంట్ జివి.సత్యనారాయణరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ కోరుకొల్లు రోడ్డులో ప్రభుత్వ జూనియర్ కళాశాల దాటిన తర్వాత వే బ్రిడ్జి వద్ద సువిశాల ప్రాంతంలో శశి హైస్కూల్ నెలకొల్పినట్లు చెప్పారు. గత పదేళ్ల నుంచి మండల స్థాయిలో విద్యాభివృద్ధిలో ముందుకు సాగుతోందన్నారు. నేషనల్, ఇంటర్‌నేషనల్ స్థాయిలో కరాటేలో వివిధ పతకాలు సొంతం చేసుకున్న ఘనత శశి హైస్కూల్ విద్యార్థులదేనన్నారు. స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పదో తరగతిలో ప్రతి ఏటా తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. గతేడాది తమ విద్యార్థి కె.స్రవంతి 587/600 మార్కులు సాధించడం శశి హైస్కూల్ ప్రతిభకు నిదర్శనమన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం మండలంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సువిశాల ఆట మైదానంతో విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా అనుభవం, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. చదువులో వెనుక బడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక చొరవ చూపుతున్నామన్నారు. తరగతుల వారీగా గదుల కేటాయింపుతో విద్యార్థి ప్రశాంతంగా విద్య అభ్యసించడంలో పాఠశాల ఆవరణ దోహదపడుతుందన్నారు. ఆ రీతిలో తరగతి గదులను తీర్చిదిద్దామన్నారు. విద్యతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ ఏడాది విడుదలైన ఫలితాల్లోనూ తమ విద్యార్థులు సత్తా చాటారన్నారు. రుద్రపాక వసంతశ్రీ 584 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. విద్యాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్న శశి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులను చేర్పించి, విద్యార్థుల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయాలని కరస్పాండెంట్ జివి.సత్యనారాయణరాజు కోరారు.

మంచినీటి చెరువులో చేపలు మృత్యువాత

ప్రజాశక్తి - మండవల్లి

చెరువులో మృతి చెందిన చేప

మంచినీటి చెరువులో చేపలు చనిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. పురుగులు పడుతున్నా పంచాయతీ అధికారులు తొలగించకపోవడంతో మంచినీటి వనరులు పాడై వ్యాధులు ప్రబలుతాయని మండల కేంద్రమైన మండవల్లి గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం... గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు ప్రధాన సెంటర్‌లో సుమారు ఎకరాల మొగలాయి చెరువు, మరో ఐదు ఎకరాల కొండరాయి చెరువులు ఉన్నాయి. మొగలాయి చెరువులో నీటిమట్టం తగ్గడంతో నీరు పచ్చగా మారి చేపల చెరువును తలపిస్తుంది. అంతేకాకుండా ఉష్ణోగ్రతలు కూడా అధికంగా ఉండడంతో అందులో ఉన్న చేపలు మృత్యువాత పడుతున్నాయి. దీంతో మంచినీటి చెరువు దుర్వాసన వెదజల్లుతుంది. చేపలు చనిపోతున్నాయని పంచాయతీ పాలకులకు, అధికారులకు ఐదు రోజుల క్రితమే గ్రామస్తులు సమాచారం అందించారు. అయినప్పటికీ చనిపోయిన చేపలను తొలగించకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదే నీటిని గ్రామానికి కుళాయిల ద్వారా సరఫరా చేస్తుండడంతో వ్యాధులు ప్రబలుతాయని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆర్‌ఒ ప్లాంట్లను ఆశ్రయిస్తున్నారు. వేసవి కావడం, చెరువులో చేపలు చనిపోయి నీరు కలుషితమవ్వడం ఇదే అదునుగా

దుర్వాసన వస్తున్న వైనం
తాగునీరు అందని పరిస్థితి
పట్టించుకోని పంచాయతీ అధికారులు

భావించిన ఆర్‌ఒ ప్లాంట్ దారులు 20 లీటర్ల క్యాన్‌ను రూ.20 నుంచి రూ.25 వరకు పెంచి మరీ అమ్మకాలు చేస్తున్నారు. దీంతో ఆర్‌ఒ నీటిని కొనుక్కోలేక, చేపలు మృత్యువాత పడి చెరువులోని నీటిని తాగలేక నాన అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చెరువులో చనిపోయిన చేపలను తొలగించి నీటిని క్లోరినేషన్ చేయించి స్వచ్ఛమైన నీటిని గ్రామానికి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి టి.శ్రీనివాసన్‌ను వివరణ కోరగా మృత్యువాత పడిన చేపలను తొలగించాలని సర్పంచికి తెలియజేశానని చెప్పారు. పరిశీలించి చనిపోయిన చేపలను తొలగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

40 శాతం రాయితీపై ట్రాక్టర్లు

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని చేగొండపల్లి, పట్టిసీమ రైతు భరోసా కేంద్రాలకు సంబంధించి వైఎస్ఆర్ యాంత్రీకరణ సేవా పథకం కింద రెండు రైతు సంయుక్త సంబంధిత సంఘాలకు జాన్‌డీర్, ఐసర్ ట్రాక్టర్లను 40 శాతం రాయితీపై రైతులకు అందించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కె.రాంబాబు తెలిపారు. పట్టిసీమ రైతు మిత్ర సంఘానికి సంబంధించి రూ.మూడు లక్షల రాయితీ, చేగొండపల్లి రైతు భరోసా కేంద్రానికి సంబంధించి రూ.రెండు లక్షల రాయితీని వారి ఖాతాల్లో ప్రభుత్వం త్వరలో జమ చేస్తారని కె.రాంబాబు తెలిపారు. మండలంలో మొత్తం నాలుగు రైతు సంయుక్త సంబంధిత సంఘాలకు వ్యవసాయ పనుల నిమిత్తం 40 శాతం రాయితీపై నాలుగు ట్రాక్టర్ల వరకు దరఖాస్తులు వచ్చాయని, నాలుగు గ్రూపులకు ట్రాక్టర్లు అందించారని తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

పోలవరం : చదువుతో పాటు యువత క్రీడల్లోనూ రాణించాలని టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొరగం శ్రీనివాసులు అన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మండలంలోని కమ్మరగూడెం, లక్ష్మీనారాయణదేవ్‌పేట గ్రామాల్లో శనివారం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ కిట్‌లను అందించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల వైపు ఆసక్తి కనబరచాలన్నారు.

వాలంటీర్లకు సేవా పురస్కారాలు

ప్రజాశక్తి - కైకలూరు

విశేష సేవలందిస్తున్న గ్రామ వాలంటీర్లకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని మరింత మెరుగ్గా పని చేయాలని ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు అన్నారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా కైకలూరు మండల గ్రామ వాలంటీర్లకు స్థానిక మార్కెట్ యార్డ్ రైతు కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన సన్మాన పురస్కార సభలో ఆయన పాల్గొని వాలంటీర్లను సన్మానించి, పురస్కారాలు అందించారు. మండలంలోని 22 గ్రామ సచివాలయాల్లో వాలంటీర్లుగా పనిచేస్తున్న వారిని వరుస క్రమంలో వేదికపైకి ఆహ్వానించి స్థానిక నేతల సమక్షంలో వారికి పురస్కారాలు అందించారు.

శేఖర్ కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి - కలిదిండి



కలిదిండి : మాట్లాడుతున్న విక్టర్‌ప్రసాద్

ఇటీవల దారుణ హత్యకు గురైన బిరుదుగడ్డ శేఖర్ కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్‌సి కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. కోరుకొల్లులో బాధిత కుటుంబాన్ని ఆయన శనివారం పరామర్శించారు. మృతుని కుటుంబానికి ఐదు ఎకరాల పొలం, ఐదు సెంట్ల స్థలంతో పాటు ఇంటి నిర్మాణం, ఇంట్లో ఒకరికి ఉద్యోగం, తల్లిదండ్రుల్లో ఒకరికి పింఛన్ సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. హత్య చేసిన వ్యక్తిని తప్పించిన స్టేషన్ రైటర్ గోవర్ధన్‌ను సస్పెండ్ చేయాలని, నిందితులు నలుగురిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు.

హత్య చేసినవారిని శిక్షించాలి : సిపిఎం

తాడినాడ మద్యం దుకాణంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న బిరుదుగడ్డ శేఖర్‌బాబును హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి శేషపు మహంకాళరావు డిమాండ్ చేశారు. కోరుకొల్లులో మృతుని శేఖర్ కుటుంబ సభ్యులను ఆయన శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మహంకాళరావు మాట్లాడుతూ హత్యకు సహకరించిన వారందరినీ అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బాధితుల తరపున న్యాయం జరిగే వరకూ పోరాడతామన్నారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముంగం సురేష్, సిపిఎం కార్యకర్తలు జక్కుల మహేష్, పంతగాని ప్రకాష్, చిన్నం శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముదినేపల్లి : శేఖర్ హత్య కేసులోని నిందితులను అరెస్ట్ చేయాలని మాల మహానాడు కైకలూరు నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన ముదినేపల్లిలో మాట్లాడుతూ నిందితులను అరెస్ట్ చేయకుంటే మాలమహానాడు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూజివీడు రూరల్ : పట్టణంలో 33 కెవి సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల మధ్య విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఎపి ఎస్‌పిడిసిఎల్ ఇఇ కృష్ణనాయక్ తెలిపారు. తిరువూరు రోడ్డు, పెద్ద గాంధీ బొమ్మ, చిన్న గాంధీ బొమ్మ, బ్యాంకు స్ట్రీట్, ఎంప్లాయిస్ కాలనీ, పొట్టి శ్రీరాములు బొమ్మ, హనుమాన్ జంక్షన్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు.

రూ.3 కోట్లతో నగరాభివృద్ధి పనులు

ఏలూరు టౌన్ : ఏలూరు నగర సుందరీకరణలో భాగంగా రూ.మూడు కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కమిషనర్ వెంకటకృష్ణ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. నగరపాల సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం లైఫ్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ తమ జీవన శైలిలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. లైఫ్ కార్యక్రమంలో భాగంగా చెత్త పెరగకుండా రెడ్యూస్, రియూజ్, రీసైక్లింగ్ అనే నినాదాన్ని సచివాలయ, మెప్మా ఉద్యోగులతో కలిసి ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

మానవ అక్రమ రవాణాను నిరోధించాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అన్ని ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో మానవ అక్రమ రవాణాలను నిరోధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో జి.రాజేశ్వరి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పోలీస్, రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ తదితర ప్రభుత్వ అధికారులతో హ్యూమన్ ట్రాఫికింగ్, ఉమెన్ గ్రీవియన్స్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే వివిధ రకాల సేవలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మానవ అక్రమ రవాణా నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై, మానవ అక్రమ రవాణా బాధితులకు అందించాల్సిన తక్షణ ఉపశమనం, శాశ్వత పరిహారాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో మానవ అక్రమ రవాణాలను నిరోధించాలన్నారు. బాలబాలికల అక్రమ రవాణా జరుగుతుందని, దీనిని నిరోధించడానికి కృషి చేయాలని సూచించారు.

దస్తావేజు పోయినది

నా క్లయింటు అయిన శ్రీమతి పంజా పద్మ, భర్త : నారాయణరావు, డోర్ నెం.1-115, పడమటిపాలెం, కొనితివాడ గ్రామం శివారు, వీరవాసరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, వాస్తవ్యులు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు అయిన శ్రీమతి పంజా పద్మ, భర్త : నారాయణరావు గారికి చెందిన పశ్చిమగోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, విస్సాకోడేరు గ్రామం, నవీన డోర్ నెం.3-58 వద్ద ఉన్న 132-7/9 చ॥గ॥ల ఖాళీ స్థలమునకు చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.1797/1994, తేది.27-05-1994, ఎస్ఆర్ఓ భీమవరం పరిధిలోగల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లను జిరాక్స్ నిమిత్తం ది.03-03-2023 తేదిన ఒక కవరులో పెట్టుకుని తన ఇంటి వద్దనుండి నవుడూరు సెంటర్‌కి వెళ్తుండగా సదరు డాక్యుమెంట్స్ పెట్టిన కవరు జారిపడిపోయినది. నాక్లయింటు మార్గమధ్యలోను, పరిసర ప్రాంతాలలో వెదికినారు. అయినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల నాక్లయింటు అయిన శ్రీమతి పంజా పద్మ, భర్త : నారాయణరావు గారి అడ్రస్‌కు తెలియపర్చగలరని కోరుచున్నారు.

బొక్కా చంద్రశేఖర రావు
అడ్వకేట్
తాలూకా ఆఫీసు ఎదురుగా, భీమవరం
ప॥గో॥జిల్లా, ఆంధ్ర. సెల్ : 94911 72663

'చంద్రబాబుకు మతి భ్రమించింది'

ప్రజాశక్తి - కైకలూరు

మతి స్థిమితం కోల్పోయిన చంద్రబాబును వెంటనే ఆ పార్టీ నేతలు పిచ్చాసుపత్రిలో చేర్పించి పిచ్చి కుదిరాకా వచ్చి ఎన్నికల ప్రచారం చేయించుకోవాలని ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు విమర్శించారు. పేదవాడికిచ్చే సెంటు నివేశన స్థలంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు సరికావని స్థానిక సంత మార్కెట్ వద్ద వైసిపి నాయకులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ డిఎన్‌ఆర్ మాట్లాడుతూ జగనన్న అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు చూసి చంద్రబాబుకు నిద్ర పట్టడం లేదన్నారు. పేద వాడికి ఇచ్చే సెంటులో ఏం కడతారు సమాధి కట్టుకోడానికి సరిపోతుందని అనడం పిచ్చికి పరాకాష్ట అన్నారు.

రోగులకు, ఆసుపత్రి సిబ్బందికి ఒఆర్ఎస్ ప్యాకెట్లు

ప్రజాశక్తి - భీమడోలు

జనసేన పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్సమట్ల ధర్మరాజు సేవా కార్యక్రమాలను అభినం దనీయమని భీమడోలు మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్నారు. పత్సమట్ల ధర్మరాజు పుట్టినరోజును పురస్కరించుకుని ముందస్తు సేవా కార్య క్రమాలను భీమడోలులో శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు, వారికి వైద్య సేవలను అందిస్తున్న సిబ్బందికి పండ్లు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు పత్తి మదన్ పాల్గొన్నారు.

In The Court Of The Addl. Senior Civil Judge :: Eluru
H.M.O.P.No. 99/2022

Between:
Sri Karnati Ramu ...*Petitioner*

AND

Smt. Karnati Mariyamma @ Ibba Mariyamma ...*Resopndent*

పై నెంబరు పిటీషనులో మీరు రెస్పాండెంటు అయి ఉన్నారు. కర్నాటి మరియమ్మ @ ఇబ్బ మరియమ్మ, భర్త: రాము, తండ్రి: ఇబ్బ భద్రాచలం, వయస్సు 33 సం॥లు, R/o. D.No. 7-39, Kota RamachandraPuram, Buttayagude (M), Eluru District అను వారికి నోటీసులు అమలు కొరకు ది. **15-06-2023న వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.** లేని ఎడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

యర్రా సురేష్
ఏలూరు, అడ్వకేట్, ఏలూరు.
20-5-23. సెల్: 94904 33134

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి :: ఏలూరు
ఒ.యస్.నెం. 477/2014

బిట్వీన్:
మెట్టపల్లి సాంబమూర్తి ...వాది
మరియు
కంతా రామారావు వగైరాలు ...ప్రతివాదులు

వాది దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల దావాలో 13వ ప్రతివాది అయిన భవిరిశెట్టి రవి కుమార్, తండ్రి: నాగేశ్వరరావు, డో.నెం. 9-328, సాయిబాబా టెంపుల్ దగ్గర, చింతలపూడి, చింతలపూడి మండలం, ఏలూరు జిల్లా వారిపై కోర్టులో **ది.13-06-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును.** లేని ఎడల సదరు దావా తమ పరోక్షమున విచారణ చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ
ఏలూరు, అడ్వకేట్స్, శ్రీరామ నివాస్,
20-5-23. అశోక నగర్, ఏలూరు.

పబ్లిక్ నోటీస్

ఇందుమూలముగా యావత్తు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నాక్లయింటు అయిన **శ్రీమతి నారిపాటి భువనేశ్వరి దేవి, భర్త: రాజేష్** అను వారు నాకు అందించిన సమాచారం మేరకు ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింటు తాడేపల్లిగూడెం గౌరవ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు జరుగుచున్నటువంటి **ఓ.ఎస్.నెం. 47/2022** అను దావా విషయమై ప్రతివాది అయినటువంటి **శ్రీ బట్టు లక్ష్మీ వరవీర కుమార్,** తండ్రి: లేటు చంద్రయ్య అను వారు ప్రతివాదిగా ఉండి పైన తెలిపిన దావా నెంబరు 47/22 నందు నోటీసు పుచ్చుకొనకుండా తప్పించుకొనుచు కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం వారు తీసుకోవలసినటువంటి నోటీసులను పేపరు పబ్లికేషన్ ద్వారా ఆర్డరు ఇచ్చియున్నందున సదరు నోటీసులను ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది. పైన తెలిపిన దావా ది.15-06-2023 నాటికి పై ప్రతివాది హాజరు కొరకు వాయిదా పడి యున్నందున సదరు ప్రతివాది **ది. 15-06-2023వ తేదీన తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఉదయం గం॥10:00 ని॥లకు స్వయంగా గాని, మరి ఏద్దైనా అర్హత కలిగిన వ్యక్తి ద్వారా హాజరు కావాల్సిందిగా తెలియజేయడమైనది.** మీరు హాజరు కాకుండా గుజస్తు చేసిన ఎడల శ్రీ కోర్టు వారు తీసుకొను తదుపరి చర్యలకు బాధ్యులు కాగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మాకా శ్రీనివాసరావు
తాడేపల్లిగూడెం, న్యాయవాది, తాడేపల్లిగూడెం.
20-5-23. సెల్: 98480 27853

రైతులకు విత్తనాలు

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని కొత్త పట్టిసీమ గ్రామంలో అగ్నిప్రమాద బాధిత రైతులకు శనివారం సర్పంచి మైగాపుల విజయదుర్గ ఆధ్వర్యంలో విత్తనాల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి విజయదుర్గ, వైసిపి నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల అగ్నిప్రమాదంలో వరి కుప్పలు కాలిపోయిన 16 మంది రైతులకు 30 రకాల విత్తనాల కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తిచేయాలి

ప్రజాశక్తి - మండవల్లి

లబ్ధిదారులంతా త్వరితగతిన నివాసాలు ఏర్పాటు చేసుకునేలా ప్రతిఒక్కరూ సహకరించాలని మండల ప్రత్యేక అధికారి బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.పుష్పలత కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులతో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గృహ నిర్మాణాల్లో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వి.ధర్మారావు తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని తాటియాకులగూడెం పంచాయతీలో పర్యావరణ రహిత జీవన శైలిపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ రహిత జీవన శైలి అలవాటు చేసుకోవాలంటే కాలుష్యాన్ని నివారించాలన్నారు. దీనికి ముఖ్యంగా చెట్లను ఎక్కువగా పెంచాలని కోరారు.

పోలవరం : పర్యావరణాన్ని పరిరక్షించాలని శనివారం అటవీ శాఖ ఆధ్వర్యంలో పోలవరం మండలంలో అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుమతి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం జీవన విధానం 2కె వాక్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు.

పబ్లిక్ నోటీస్

ఇందుమూలముగా యావత్తు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నాక్లయింటు అయిన **శ్రీమతి నారిపాటి భువనేశ్వరి దేవి, భర్త: రాజేష్** అను వారు నాకు అందించిన సమాచారం మేరకు ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింటు తాడేపల్లిగూడెం గౌరవ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు జరుగుచున్నటువంటి **ఐ.ఎ.నెం.413/2022** అను దావా విషయమై ప్రతివాది అయినటువంటి **శ్రీ బట్టు లక్ష్మీ వరవీర కుమార్,** తండ్రి: లేటు చంద్రయ్య అను వారు ప్రతివాదిగా ఉండి పైన తెలిపిన దావా ఐ.ఎ.నెం.413/2022 నందు నోటీసు పుచ్చుకొనకుండా తప్పించుకొనుచు కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం వారు తీసుకోవలసినటువంటి నోటీసులను పేపరు పబ్లికేషన్ ద్వారా ఆర్డరు ఇచ్చియున్నందున సదరు నోటీసులను ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది. పైన తెలిపిన దావా ది.15-06-2023 నాటికి పై ప్రతివాది హాజరు కొరకు వాయిదా పడి యున్నందున సదరు ప్రతివాది **ది. 15-06-2023వ తేదీన తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఉదయం గం॥10:00 ని॥లకు స్వయంగా గాని, మరి ఏద్దైనా అర్హత కలిగిన వ్యక్తి ద్వారా హాజరు కావాల్సిందిగా తెలియజేయడమైనది.** మీరు హాజరు కాకుండా గుజస్తు చేసిన ఎడల శ్రీ కోర్టు వారు తీసుకొను తదుపరి చర్యలకు బాధ్యులు కాగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మాకా శ్రీనివాసరావు
తాడేపల్లిగూడెం, న్యాయవాది, తాడేపల్లిగూడెం.
20-5-23. సెల్: 98480 27853

పబ్లిక్ నోటీస్

ఇందుమూలముగా యావత్తు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నాక్లయింటు అయిన **శ్రీమతి నారిపాటి భువనేశ్వరి దేవి, భర్త: రాజేష్** అను వారు నాకు అందించిన సమాచారం మేరకు ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింటు తాడేపల్లిగూడెం గౌరవ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు జరుగుచున్నటువంటి **ఐ.ఎ.నెం.93/2022** అను దావా విషయమై ప్రతివాది అయినటువంటి **శ్రీ బట్టు లక్ష్మీ వరవీర కుమార్,** తండ్రి: లేటు చంద్రయ్య అను వారు ప్రతివాదిగా ఉండి పైన తెలిపిన దావా ఐ.ఎ.నెం.93/2022 నందు నోటీసు పుచ్చుకొనకుండా తప్పించుకొనుచు కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం వారు తీసుకోవలసినటువంటి నోటీసులను పేపరు పబ్లికేషన్ ద్వారా ఆర్డరు ఇచ్చియున్నందున సదరు నోటీసులను ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది. పైన తెలిపిన దావా ది.15-06-2023 నాటికి పై ప్రతివాది హాజరు కొరకు వాయిదా పడి యున్నందున సదరు ప్రతివాది **ది. 15-06-2023వ తేదీన తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఉదయం గం॥10:00 ని॥లకు స్వయంగా గాని, మరి ఏద్దైనా అర్హత కలిగిన వ్యక్తి ద్వారా హాజరు కావాల్సిందిగా తెలియజేయడమైనది.** మీరు హాజరు కాకుండా గుజస్తు చేసిన ఎడల శ్రీ కోర్టు వారు తీసుకొను తదుపరి చర్యలకు బాధ్యులు కాగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మాకా శ్రీనివాసరావు
తాడేపల్లిగూడెం, న్యాయవాది, తాడేపల్లిగూడెం.
20-5-23. సెల్: 98480 27853

ప్రకటన

నా క్లయింటు ప॥గో॥జిల్లా, తాడేపల్లిగూడెం పట్టణ వాస్తవ్యులు **అడపా సూరయ్య గారి కుమార్డు నరశింహమూర్తి** గారు ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని సదరు జిల్లా, సదరు పట్టణం వాస్తవ్యులు అల్లూరి రామారావు గారి కుమారుడు (1) శ్రీరామచంద్రమూర్తి (2) అల్లూరి చక్రవర్తి గారి భార్య జయలక్ష్మి వీరి కుమార్తెలు (3) లక్ష్మితేజశ్వి (4) లక్ష్మి యశశ్వి (5) లక్ష్మి మనశ్వి (6) వజ్జా శ్రీనివాసరావు గారి భార్య విజయలక్ష్మి (7) వల్లభనేని రామారావు గారి భార్య కృష్ణకుమారి గార్ల వద్ద క్రయం పొంది క్రియ ఎగ్రిమెంటు వ్రాయించుకొని వున్నారు. ఎవరికైనా అభ్యంతరములు హక్కులు ఉన్న ఎడల 7 రోజులలోగా తెలియపరచవలెను. లేని ఎడల ఎవ్వరికీ ఎట్టి హక్కులు, అభ్యంతరములు లేవని భావించి రిజిస్ట్రేషను చేయించుకొందురు.

__షెడ్యూలు:__ ప॥గో॥జిల్లా, తాడేపల్లిగూడెం సబ్.డి., తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, 4వ వార్డు, 4వ బ్లాకు, తాడేపల్లిగూడెం రి.స.నెం. 188/6 భూమి, ఆర్.ఓ.సి.నెం. 10834183, జి.యస్.నెంబరుగా లే-అవుట్ కాబడిన ప్లాను దాఖలా ప్లాటు నెం.6రు స్థలము చ॥గ॥286-2/3 లున్ను, ప్లాటు నెం.7రు స్థలము చ॥గ॥286-2/3లును వెరసి చ॥గ॥573-32లు స్థలం.

వై.జనార్ధన
తాడేపల్లిగూడెం, అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
20-5-23. సెల్: 94404 56943